ఎన్నో అంశాలు మళ్ళీ తలెత్తుతూ సమాజ భవిష్యత్తును మధ్యయుగాల అంధకారం వైపుకు నడిపిస్తున్నాయి. వీటిపై మనమంతా సీరియస్‌గా ఆలోచించాల్సిన సమయమిది.

ఈ పరిస్థితి నుంచి బయటపడటానికి, జనంలో భావవిప్లవం రావాలంటుంది 'మానవవాదం' (Humanism). మనిషి జీవితాన్ని మార్చే అలౌకిక శక్తులేవీ ఉండవని, మానవప్రయత్నంతోనే మంచిసమాజం, మానవసంక్షేమం సాధ్యమవుతాయని అది చెపుతుంది. ప్రతిదీ కార్యకారణ సంబంధంతోనే ఏర్పడుతుందని, వైజ్ఞానిక పరిశీలనాధోరణి అలవడితే మన సమస్యలను మనమే పరిష్కరించుకోగలమని మానవవాదులు భావిస్తారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఎ(హెచ్) కూడా 'శాస్త్రీయస్పృహను, మానవవాదాన్ని, పరిశీలనాతత్వాన్ని, సంస్కరణను పెంపొందించటం ప్రతి భారతీయుని విధి' అని ప్రవచిస్తోంది. ఆ మహత్తర కర్తవ్యాన్నే మానవవికాస వేదిక చేపట్టింది. ఆ లక్ష్యాల ప్రచారానికే నెలనెలా 'స్వేచ్ఛాలోచన' మాసపత్రికను వెలువరిస్తోంది.

ఈ సంస్థ పుట్టిందీ, విస్తరించిందీ తెలంగాణాలోనే. ఉమ్మడిరాష్ట్రంలో జరిపిన 4 రాష్ట్ర మహాసభలూ తెలంగాణాలోనే జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానంతరం మొదటి మహాసభ 2015, సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగింది. రెండవ మహాసభకు ఇపుడు కోదాడ వేదిక కాబోతున్నది. ఈ మహాసభలకు తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు హేతువాద, నాస్తిక, మానవవాద, సైన్సువాద, అభ్యుదయ సంఘాల కార్యకర్తలు, అభిమానులు విరివిగా రానున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా భావసారూప్యత గల సంఘాల నేతలు అతిథులుగా పాల్గొంటున్నారు. ప్రస్తుత దేశ పరిస్థితులపైన, రావాల్సిన మార్పులపైన, చేపట్టాల్సిన కార్యాచరణపైన చర్చించనున్నారు. ఈ మహత్తర కార్యక్రమం జయప్రదం కావటానికి ఆర్థికంగానూ, హార్దికంగానూ సహకరించవలసినదిగా మీ అందరినీ కోరుతున్నాం. ఈ మహాసభలకు విచ్చేయమని సాదరంగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాం.

**– మహాసభల ఆహ్వాన సంఘం**

---

**ఆహ్వాన సంఘం కన్వీనర్:**

**పందిరి నాగిరెడ్డి, చైర్మన్, *యం.యస్.కాలేజి,* కోదాడ**

**సభ్యులు: పి. దుర్గాప్రసాద్,** *మా.వి.వే., హుజూర్‌నగర్* ❀ **అర్వపల్లి రంగారావు,** *రిటైర్డ్ లెక్చరర్, హుజూర్‌నగర్* ❀ **డా॥ అందే సత్యం,** *రిటైర్డ్ ప్రిన్సిపాల్, కోదాడ* ❀ **డా॥ కోయి కోటేశ్వరరావు,** *తెలుగు లెక్చరర్, కె.ఆర్.ఆర్. కాలేజి, కోదాడ* ❀ **గినజాల రమణారెడ్డి,** *చైర్మన్, ఇ.వి.ఆర్.కాలేజి, కోదాడ* ❀ **డా॥ సూర్యనారాయణ,** *కోదాడ* ❀ **డా॥ సురేష్‌కుమార్,** *కోదాడ* ❀ **డా॥ చైతన్యకుమార్,** *కోదాడ* ❀ **డా॥ రాజశేఖర్,** *హుజూర్‌నగర్* ❀ **చందా శ్రీనివాస్,** *జిల్లా అధ్యక్షులు, జనవిజ్ఞానవేదిక, సూర్యాపేట* ❀ **నందిగామ రత్నకుమార్,** *జిల్లా ప్రధానకార్యదర్శి, జనవిజ్ఞానవేదిక, సూర్యాపేట* ❀ **ఇట్టిమల్ల చంద్రయ్య,** *మిరాకిల్ మెజీషియన్, సూర్యాపేట* ❀ **తుమ్మా భాస్కర్,** *సి.టి.ఓ., హైదరాబాద్* ❀ **ఆర్.రామనర్సయ్య,** *జిల్లా ప్రధానకార్యదర్శి, టిపిటిఎఫ్, కోదాడ* ❀ **బూరగడ్డ వెంకటేశ్వరరావు,** *రిటైర్డ్ హెచ్.యం., కోదాడ* ❀ **రాయపూడి వెంకటేశ్వరరావు (చిన్ని),** *జె.ఎ.సి., కోదాడ* ❀ **దొడ్డ వెంకటయ్య,** *ఎ.ఐ.పి.యస్.ఓ. చిలుకూరు* ❀ **గడ్డం నరసయ్య,** *రిటైర్డ్ టీచర్, కోదాడ* ❀ **జి.శివరామయ్య,** *రిటైర్డ్ హెచ్.యం., కోదాడ* ❀ **దొంతగాని సత్యనారాయణ,** *ఆర్టిస్ట్, హుజూర్‌నగర్* ❀ **బడె నరసయ్య,** *ఆర్టిస్ట్, గరిడేపల్లి* ❀ **కందుల జానయ్య,** *ఆర్టిస్ట్, వెల్దండ* ❀ **బి. జార్జి,** *రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మా.వి.వే. తమ్మర* ❀ **ఆర్.యాకూబ్,** *జిల్లా గౌరవాధ్యక్షులు, మా.వి.వే. హుజూర్‌నగర్* ❀ **వల్లపుదాసు వెంకటేశ్వర్లు,** *జిల్లా అధ్యక్షులు, మా.వి.వే. మాధవరాయనిగూడెం* ❀ **నందిగామ శ్రీనివాస్,** *జిల్లా ప్రధానకార్యదర్శి, మా.వి.వే. వాయిలసింగారం*

**వివరాలకు : బి. జార్జి (89788 36236) పి. దుర్గాప్రసాద్ (94405 15244)**